TEL : T/TG/2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు    తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

సంపుటి : 01 సంచిక : 230 | శనివారం ఏప్రిల్ 26 2025 | పబ్లిషర్ హైదరాబాద్ | పేజీలు 5 | వెల-5



## ఉగ్రదాడకి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ

## ర్యాలీలో పాల్గొన్న సిఎం తదితరులు

హైదరాబాద్,ఏప్రిల్25

పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకోవాలని భారత్ ముక్తకంఠంతో నినదిస్తోంది. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం పాక్ పై దౌత్యపరమైన దాడికి తెరలేపింది. దేశం మొత్తం పాక్ కు వ్యతిరేకంగా నిరసనలు వ్యక్తం చేస్తోంది. ముష్కరుల దాడిలో మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో సీఎం రేవంత్ కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్నారు. డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్, ఎంపి ఒవైసీ, మంత్రులు పాల్గొన్నారు. హైదరాబాద్ పీపుల్స్ ప్లాజా నుంచి నెక్లెస్ రోడ్, ఇందిరా గాంధీ విగ్రహం వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.. ఉగ్రదాడిలో మరణించిన వారి ఆత్మకు శాంతి కలగాలని కొవ్వొత్తుల ప్రదర్శన చేపట్టారు.. ర్యాలీలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నాయి.. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. పర్యాటకులపై దాడి చేసి చంపడం తీవ్రమైన ఘటన.. అందరం ఒక్క-టై తీవ్రవాదంపై పోరాడాలి.. భారత ప్రభుత్వం తీసుకునే ప్రతి చర్యకు మద్దతు ఇవ్వాల్సిన సమయం ఇది.. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి.. దాడులకు పాల్పడిన వారికి తగిన బుద్ధి చెప్పాలి.. పార్టీలకు అతీతంగా పని చేయాలి.. తీవ్రవాదాన్ని అంతం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

## మంత్రి పొంగులేటి పేరిట వసూళ్లు.. ఇద్దరు అరెస్టు

వరంగల్:



తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పీఏలుగా చెప్పుకొంటూ వసూళ్లకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. వారిని ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన బుస్సా వెంకటరెడ్డి, మచ్చ సురేశ్‌లుగా గుర్తించారు. దీనిపై మంత్రి పొంగులేటి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తన పేరు చెప్పి ఎవరైనా మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. " ఎవరైనా నా పీఏలమని ఫోన్ చేస్తే నా దృష్టికి తీసుకురావాలి. నా కార్యాలయం 040-234561072/ 040-23451073కు ఫోన్ చేసి చెప్పాలి" అని తెలిపారు.

## జేబులు నింపుకునేందుకే కాళేశ్వరం

- వచ్చే కేబినెట్‌లో ఎన్‌డీఎస్‌ఏపై చర్చించి చర్యలు
- బిఆర్ఎస్ రైతులకు క్షమాపణలు చెప్పాలి
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి




హైదరాబాద్,ఏప్రిల్ 25 :

రైతులకు బీఆర్ఎస్ క్షమాపణ చెప్పాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. ఎన్‌డీఎస్‌ఏ రిపోర్టుపై అధ్యయం చేస్తామన్నారు. వచ్చే కేబినెట్‌లో ఎన్‌డీఎస్‌ఏపై చర్చించి చర్యలు తీసుకుంటామన్నారు. ఎవడి అయ్య జాగీరు అని కట్టారని ప్రశ్నిస్తూ.. కాళేశ్వరం రైతుల కోసం కాదు జేబులు నింపుకునేందుకు కట్టారు అంటూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఎన్‌డీఎస్‌ఏ రిపోర్టు రావడంతో బీఆర్ఎస్‌పై మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.

## 'భారత్ సమ్మిట్ చారిత్రాత్మకమైనది"

హైదరాబాద్:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతున్న




భారత్ సమ్మిట్ చారిత్మాకమైనదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. కాంగ్రెస్ మూల సిద్ధాంతాలతో భారత్ సమ్మిట్ ను ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. భారత్ సమ్మిట్ లో గ్లోబల్ జస్టిస్ కోసం ప్రపంచ దేశాల ప్రతినిధులు పాల్గొన్నారన్నారు. హెచ్ఐసీసీ వేదికగా తొలిరోజు జరిగిన భారత్ సమ్మిట్ గురించి మల్లు భట్టి విక్రమార్క్ మీడియాతో మాట్లాడారు.



## దేశాన్ని చీల్చడమే ఉగ్రవాదుల లక్ష్యం

- ఉగ్రవాదం తుదముట్టించేందుకు సంఘటిత పోరాటం
- శ్రీనగర్‌లో మీడియాతో రాహుల్

శ్రీనగర్,ఏప్రిల్ 25 :

పహల్‌గామ్ ఉగ్ర దాడి వెనుక వ్యూహం దేశ ప్రజలను చీల్చడం అని, ఉగ్రవాదాన్ని శాశ్వతంగా ఓడించేందుకు భారత్ సంఘటితంగా నిలవడం తప్పనిసరి అని లోక్‌సభలోని ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ శుక్రవారం ఉద్ఘాటించారు. 'అది దుర్భర విషాదం.

## సిద్దిపేటకు తెలంగాణకు పేగుబంధం

- ఆనాడు కెసిఆర్ ఇక్కడి నుంచే కదిలారు
- యువత ర్యాలీని ప్రారంభించిన హరీష్ రావు

సిద్దిపేట,ఏప్రిల్ 25



తెలంగాణ ఉద్యమానికి సిద్దిపేటకు పేగు బంధం ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. నేడు విద్యార్థులు, యువత చేపట్టిన పాదయాత్ర రేపు బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడానికి విజయ యాత్రగా కాబోతున్నదని చెప్పారు. సిద్దిపేట నియోజకవర్గం కేంద్రం రంగదాంపల్లి అమర వీరుల స్థూపం నుంచి వరంగల్ సభ వద్దకు వెయ్యి మంది విద్యార్థి, యువత చేపట్టిన పాదయాత్రను హరీశ్‌రావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..నాడు సిద్దిపేట నుంచే కేసీఆర్ సైకిల్ యాత్ర చేపట్టి వరంగల్ సభకు ఊళ్లకు ఊళ్లు కదిలించారని గుర్తుచేశారు. చాలా పార్టీలు పుడుతుంటాయి, పోతుంటాయి.. కానీ బీఆర్ఎస్ మాత్రం లక్ష్యాన్ని ముద్దాడిందని తెలిపారు. కేసీఆర్ అనే ఒక గొంతు కోట్ల గొంతుకలను ఏకం చేసిందన్నారు. 14 ఏండ్ల ఉద్యమం, పదేండ్ల ప్రభుత్వం, ఇప్పుడు ఏడాదిన్నర ప్రతిపక్షం.. ఏ పాత్ర అయినా బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ పక్షమేనని స్పష్టం చేశారు. లంకలో రావణుడి అరాచకాలను అరికట్టడానికి ఆనాడు రామదండు కదిలింది. నేడు మన రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ఎదిరించడానికి ఈ గులాబీ దండు కదిలిందని చెప్పారు. 'కాశ్మీర్‌లోని పెహల్గాం ఉగ్రదాడిలో మరణించిన వారికి 2 నిమిషాలు శ్రద్ధాంజలి ఘటిద్దాం. ఈరోజు మన సిద్దిపేట నుంచి పాదయాత్రలో బయలుదేరిన విద్యార్థి యువ మిత్రులకు, ఉద్యమకారులకు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అందరికీ శిరస్సు వంచి నమస్కారం తెలియజేస్తున్నా. 44 డిగ్రీల ఎండను కూడా లెక్క చేయకుండా 1500 మంది ఈనెల 27న వరంగల్‌లో జరగబోయే పార్టీ రజతోత్సవం కోసం స్వచ్ఛందంగా తరలివచ్చిన మీకు హృదయపూర్వక శుభాకాంక్షలు.




## ఏడాదిలో హైదరాబాద్ మెట్రోకు రూ.625కోట్ల నష్టం

హైదరాబాద్ మెట్రో రైల్ నష్టాల్లో నడుస్తోంది.ఎల్ అండ్‌టీ ఆధ్వర్యంలో నడుస్తున్న హైదరాబాద్ మెట్రో రైల్ ప్రజారవాణాలో మంచి గుర్తింపు పొందింది. అయినప్పటికీ ప్రారంభం నుంచి ఈ సంస్థ నష్టాలతోనే సాగుతోంది.రిపోర్టుల ప్రకారం.. 2024-25 మధ్యకాలంలో రూ.625 కోట్ల నష్టాన్ని చవిచూసినట్టు హైదరాబాద్ మెట్రో రైల్ వెల్లడించింది. 2025 మొదటి క్వార్టర్ లో కూడా5.55కోట్ల నష్టాలను మూటగట్టుకుంది.2017లో ప్రారంభమైన మెట్రో అప్పటినుంచి ఇప్పటివరకు రూ.6598.21కోట్లు నష్టపోయింది. సర్వీస్ విషయంలో హైదరాబాద్ ప్రజల ఆదరణ పొందిన మెట్రో కోవిడ్ సమయంలో ఒక సంవత్సరం పాటు ప్రయాణికుల సంఖ్య తగ్గడంతో మరింత కుదేలయ్యింది.



## పాకిస్తానీలు వెంటనే మీ దేశానికి వెళ్లండి - తెలంగాణ డీజీపీ

హైదరాబాద్:

పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం? పాకిస్తానీయులు వీసా రద్దు చేస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న తరుణంలో రాష్ట్ర ప్రభుత్వాలు అప్రమత్తమయ్యాయి. పాకిస్తాన్ కు చెందిన వారు వెంటనే తమ రాష్ట్రాలను వీడి స్వదేశానికి వెళ్లిపోవాల్సిందేనని ప్రభుత్వాలు హెచ్చరికలు జారీ చేస్తున్నాయి. దీనిలో భాగంగా తెలంగాణ డీజీపీ జితేందర్.. రాష్ట్రంలో ఉన్న పాకిస్తానీయులు వెంటనే స్వదేశీ ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.తెలంగాణలో ఉన్న పాకిస్తానీలు వెంటనే తమ దేశానికి వెళ్లిపోవాలి. పాకిస్తానీల వీసాలు 27 తర్వాత పనిచేయవు. మెడికల్ వీసాల మీద ఉన్నవారికీ ఏప్రిల్ 29 వరకు మాత్రమే గడువు ఉంది. పాకిస్తానీలు తమ దేశానికి అటారి బార్డర్ నుండి వెళ్లొచ్చు. ఈనెల 30 వరకు అటారి బార్డర్ తెరుచుకుని ఉంటుంది.

02

## కాంగ్రెస్‌ను, మోడీని ప్రశ్నిస్తూనే ఉంటాం

- హామీలపై కాంగ్రెస్‌ను నిలదీస్తాం
- ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి

నిజామాబాద్,ఏప్రిల్25 :




వరంగల్ రజతోత్సవ సభో కాంగ్రెస్, బిజెపిల హామీలను వారి మోసాలను నిలదీస్తామని బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. ఎన్నికల సమయంలో ఈ రెండు పార్టీలు ఇచ్చిన హామీలపై కాంగ్రెస్‌ను,మోడీని ప్రశ్నిస్తూనే ఉంటామని ప్రశాంతరెడ్డి అన్నారు. కెసిఆర్ పాలన, మోడీ పాలనపై ప్రజల్లో చర్చ జరగాలన్నదే తమ లక్ష్యమని వేముల అన్నారు. వ్యవసాయానికి కెసిఆర్ ప్రభుత్వం 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్తును అందించిందని, ఇప్పుడు కాంగ్రెస్ ఎందుకు అందించలేక పోతున్నదని ఆయన అన్నారు. కేంద్రంలోని బిజెపి గ్యాస్ రాయితీ తగ్గించి.. ఎరువులు, యూరియా ధరలు పెంచిందన్నారు. భాజపా సోషల్ మీడియా తప్పుడు ప్రచారాన్ని సమష్టిగా తిప్పికొట్టాలన్నారు.

# సంపాదకీయం

## ఐక్యత వర్తమాన అవసరం



ప్రపంచమంతా ఒక రకమైన అనిశ్చితిలో రోజులు వెళ్లదీస్తున్న వర్తమానంలో మరో మారణకాండకు పథకం పన్ని, అమలుచేసి కశ్మీర్ సమస్యను మళ్లీ తెరపైకి తేవాలనుకున్న పాకిస్తాన్‌కు మన దేశం నుంచి గట్టి హెచ్చరికే వెళ్లింది. సింధూ నదీజలాల ఒప్పందాన్ని తాత్కాలికంగా నిలిపేయటంతో సహా తీసుకున్న చర్యలు సహజంగానే పాకిస్తాన్‌ను ఇరకాటంలో పడేశాయి. అటారీ సరిహద్దు మూత, దౌత్యసంబంధాలకు పరిమితుల విధింపు, పాకిస్తాన్ పౌరులకు భారత్‌లో ప్రవేశం నిషేధం వంటి నిర్ణయాలు దీనికి అదనం.నిజానికి సింధూ నదీజలాల ఒప్పందం నిలిపివేతను పాకిస్తాన్ ఊహించలేదు. ఎందుకంటే ఇరు దేశాల మధ్యా యుద్ధం వచ్చిన సందర్భాల్లో... ముంబైపై ఉగ్రదాడి జరిగినప్పుడు లేదా పుల్వామాలో మన జవాన్లను ఉగ్రవాదులు పొట్టనబెట్టుకున్నప్పుడు కూడా మన దేశం ఆ ఒప్పందం నిలిపివేత గురించి మాట్లాడలేదు. సింధూ నదీజలాలపై పాకిస్తాన్ సాగురంగం 80 శాతం వరకూ ఆధారపడి వుంటుంది.పైగా ప్రపంచంలో తీవ్రమైన నీటికొరతను ఎదుర్కొనే దేశాల్లో పాకిస్తాన్ ఒకటి. సింధు, జీలమ్, చీనాబ్, రావి, బియాస్, సట్లెజ్ నదులకు సంబంధించిన సమస్త సమాచారమూ కూడా ఈ ఒప్పందంలో ఇమిడివున్న వేళ మన దేశ నిర్ణయం పాకిస్తాన్‌కు శరాఘాతమే అవుతుంది. భారత్ చర్యలకు ప్రతిగా పాకిస్తాన్ సైతం చర్యలు తీసుకున్నా అది పరువు కాపాడుకోవటానికి చేసే ప్రయత్నం మాత్రమే.ఎలా చూసినా పాకిస్తాన్ ఒక రకంగా ఒంటరి బతుకు బతుకుతోంది. అమెరికాకు అఫ్గాన్ పెను సమస్యగా కనబడినంత కాలమూ అది పాకిస్తాన్ సాయం తీసుకోక తప్పేది కాదు. అందుకోసం పాక్ తరఫున మాట్లాడటం, అది ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నదన్న ఆరోపణలొస్తున్నా అమాయ కత్వం నటించటం అప్పట్లో అమెరికాకు అలవాటు. ఉగ్రవాదులకు అండదండలందిస్తున్నట్టు ఆధారాలున్నా ఏనాడూ పాక్‌కు ఆర్థిక సాయం ఆగకుండా చూసిన ఘనత అమెరికాది. 2021లో అఫ్గాన్ నుంచి బతుకుజీవుడా అనుకుంటూ నిష్క్రమించాక అమెరికాకు పాకిస్తాన్‌పై మునుపటి ప్రేమ, వాత్సల్యాలు తగ్గుముఖం పట్టాయి. పర్యవసానంగా అప్పు దొరక్క పాక్ ఇబ్బంది పడుతోంది. గల్ఫ్ దేశాలు కూడా గతంలో మాదిరి కాసుల వర్షం కురిపించటం లేదు. చైనా సరేసరి. అదెంతో ఆర్భాటంగా తీసుకొచ్చిన బెల్ట్ అండ్ రోడ్ ఇనీషియేటివ్ (బీఆర్ఐ) పాకిస్తాన్‌లో నత్తనడ కన సాగటం, నిర్మాణ పనులకు ఎదురవుతున్న ఆటంకాలు చైనాకు ఆగ్రహం కలిగిస్తున్నాయి.గత కొన్నే ళ్లుగా కశ్మీర్ విషయంలో పాక్‌ను సమర్థించటం మొదలెట్టిన తుర్కియే హఠాత్తుగా గత ఏడాది స్వరం మార్చింది. గల్ఫ్ దేశాలు సైతం పాకిస్తాన్ తీరు మారనంత కాలమూ తాము మద్దతు నీయటం కష్టమేనని భావిస్తున్నాయి. ఆర్థికంగా, రాజకీయంగా ఇలా ఏకాకిగా మారుతున్న సమ యంలో పహల్గామ్‌లో బరితెగించి ఉన్మాదులను ప్రోత్సహించటం వల్ల మరింతగా నష్టపోతానని పాకిస్తాన్ గ్రహించలేకపోయింది.అంతర్జాతీయంగా ఏర్పడిన ఉద్రిక్తతలు చివరకు యుద్ధానికి దారి తీయొచ్చని చాలామంది జోస్యం చెబుతుండగా నిజంగా ఆ పరిస్థితే వస్తే భౌగోళికంగా తమ అవసరాల కోసమైనా అమెరికా, చైనాలు తన కోసం అర్రులు చాస్తాయన్న అభిప్రాయం పాకిస్తాన్‌కు ఏదోమూల వున్నట్టు కనబడుతోంది. అందుకే పహల్గామ్ దుస్సాహసానికి పూనుకుంది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పహల్గామ్‌కు ప్రతీకారం ఉండి తీరుతుందని ప్రకటిస్తున్నారు. 2016లో ఉరిలో ఉగ్రవాదుల మారణకాండ తర్వాత, 2019లో పుల్వామాలో జవాన్లపై ఉగ్రదాడి అనంతరం మన దళాలు పాకిస్తాన్‌లోని ఉగ్రశిబిరాలపై సర్జికల్ దాడులను నిర్వహించాయి. అందు వల్ల వచ్చిన లాభనష్టాలేమిటన్న మాట అలావుంచి ఉగ్రదాడులు తగ్గివుండొచ్చుగానీ ఆగింది లేదు. పౌరుల్లో ఆత్మస్థైర్యం నింపటానికి ప్రతి చర్యలు అవసరమే. అవి కొనసాగవలసిందే.కానీ అక్కడితో అంతా అయిందనుకోవటంలోనే వుంది సమస్యంతా! ఒకప్పుడు కశ్మీర్‌లో అధికార గణాంకాల ప్రకారం 7,000 మంది ఉగ్రవాదులుండేవారు. కానీ వారి సంఖ్య ప్రస్తుతం 76 మాత్రమేనని గత నెలలో విడుదలైన గణాంకాలు చెబుతున్నాయి. అందులో 59 మంది బయటివారు కాగా, కేవలం 17 మంది మాత్రమే స్థానికులు. ఉగ్రదాడుల్లో మృతుల సంఖ్య కూడా గణనీయంగా తగ్గింది. కశ్మీర్‌ను గత 35 యేళ్లుగా ఉగ్రవాద భూతం పట్టిపీడిస్తోంది. తొలినాళ్లలో ఏడాదికి ఇంచుమించు వేయిమంది బలయ్యేవారు. 2001 సంవత్సరంలో ఉగ్రవాదులు ఏకంగా 4,011 మందిని పొట్టన బెట్టుకున్నారు. కానీ నిరుడు ఆ సంఖ్య 127.కొందరు ప్రతీకారేచ్ఛను ప్రదర్శిస్తున్నారు. కానీ ప్రభుత్వం ఒక చర్య తీసుకునే ముందు ఎన్నో బేరీజు వేసుకోవాల్సి వుంటుంది. అది యుద్ధంగా మారిన పక్షంలో... మనవైపు గట్టిగా నిలబడే వారెవరు, వ్యూహాత్మకంగా ఎదురయ్యే సమస్యలేమిటి, దళాల సంసిద్ధత, సాంకేతిక సామర్థ్యాల్లో మన స్థానం ఏమిటి అనేవి చూసుకోవాలి. ఇదే అదనుగా కొన్ని రాష్ట్రాల్లో కశ్మీరీ విద్యార్థులపై దాడులు, బెదిరింపులు మొదలయ్యాయి.మొన్నటికి మొన్న పహల్గామ్‌లో కశ్మీరీ పౌరులు ప్రాణాలకు తెగించి అనేకమందిని కాపాడిన వైనం ఇలాంటి వారికి తెలిసి వుండక పోవచ్చు. ఉగ్రవాద బెడద తగ్గటంలో స్థానికులు అందిస్తున్న సహకారమేమిటో వారికి అర్థంకాకపోయి వుండొచ్చు. మన పౌరుల్ని మనమే మతం పేరుతోనో, ప్రాంతం పేరుతోనో దూరం చేసుకుంటే ఉగ్రవాదుల అభిమతం నెరవేర్చినట్టే అవుతుంది. నిజానికి వారు కోరుకునేది ఈ విద్వేషాన్నే! ఒకపక్క ఉగ్రవాదం అంతానికి దేశమంతా ఒక్కటై నిలబడాలని ప్రధాని పిలుపునిస్తుంటే తద్భిన్నంగా ప్రవర్తించటం విజ్ఞత అనిపించుకోదు.

# కాంగ్రెస్‌ను, మోడీని ప్రశ్నిస్తూనే ఉంటాం

మొదటి పేజీ తరువాయి

బిజెపి అధికారంలో ఉన్న ఏ రాష్ట్రమూ బాగుపడ్డ దాఖలాలు లేవన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్ పేరుతో భ్రమపెట్టడం అలవాటు చేసుకున్నారని అన్నారు. రైతురాజ్యం రావాలని, దీనికోసం అందరూ కలిసిరావాలని కెసిఆర్ ఇచ్చిన పిలుపుతో ఇప్పుడు మళ్లీ చర్చ మొదలయ్యిందని అన్నారు. కాంగ్రెస్ పాలనతో ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని అన్నారు. తెలంగాణలో రైతులకు ఇప్పుడు కష్టం వచ్చి పడిందని అన్నారు. గతంలో కెసిఆర్ తీసుకున్న నిర్ణయాల కారణంగా నీటి తీరువా లేదు. విద్యుత్తు చార్జీలు లేవు. ధాన్యం కూడా ప్రభుత్వమే కొన్నది. ఆనాడు రైతులు కెసిఆర్‌ను ఎంతగా ఆదరించారో చూస్తే తెలిసిందన్నారు. స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయం సాధిస్తుందని, కాంగ్రెస్‌పై పోరాటం ఉధృతం చేస్తామని అన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఎగ్గొట్టేందుకు యత్నిస్తున్న తీరును నిలదీయాలని ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో ఆశలు రేకెత్తించేలా అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిందని తెలిపారు. వందరోజుల్లో హామీలు అమలుచేస్తామని చెప్పిన కాంగ్రెస్..ఏడాదిన్నర దాటుతున్నా వాటి విషయంలో ఎక్కడ వేసిన అక్కడే గొంగళి అక్కడే అన్న చందంగా మారిందన్నారు.ఎన్నిసార్లు అబద్దాలు చెప్పుకుంటూ రైతులను ఆగం చేస్తారని ఆగ్రహం వ్యక్తంచేశారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం మినహా ఏ ఒక్క హామీని సరిగ్గా అమలుచేసిన దాఖలాలు లేవన్నారు. గ్రామాల్లో బీఆర్ఎస్ కార్యకర్తలు కేసీఆర్ సైనికుల్లా పనిచేయాలని వేముల సూచించారు. పసుపుబోర్డు, మద్దతు ధర ఇప్పిస్తానని మోసం చేసిన అర్వింద్‌కు బుద్ధి చెప్పాలన్నారు. అబద్దాలు చెబుతున్న కాంగ్రెస్, బీజేపీలకు గుణపాఠం చెప్పకపోతే ఇంకా ఆగం చేస్తారని అన్నారు. వరంగల్ సభతో ప్రజలకు వాస్తవాలు తెలియచేస్తామని అన్నారు.

# జేబులు నింపుకునేందుకే కాళేశ్వరం

మొదటి పేజీ తరువాయి

శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై నేషనల్ డ్యామ్ సేఫ్టీ ఆథారిటీ ఇచ్చిన నివేదికను చూసి బీఆర్ఎస్ నేతలు సిగ్గు పడాలంటూ మండిపడ్డారు. కాళేశ్వరంతో అద్భుతాలు సృష్టిస్తున్నామని చెప్పి లక్ష కోట్ల ప్రాజెక్ట్ కట్టారని.. ఎన్‌డీఎస్‌ఏ నివేదిక చూసి బీఆర్ఎస్ సిగ్గుపడాలన్నారు. 'మీరే డిజైన్ చేశారు.. మీరే కట్టారు.. మీరుండగానే కూలిపోయింది' అని తెలిపారు. మేడిగడ్డ సుందిళ్ళ నిరుపయోగంగా ఉన్న రికార్డు స్థాయిలో పంటలు పండాయని తెలిపారు. అబద్ధాలు తప్పులపై బతకాలని బీఆర్ఎస్ అనుకుంటోందని.. అది కుదరదని స్పష్టం చేశారు. నిర్మాణం చేసిన వాళ్ళు.. చేయించిన వాళ్ళు రైతులకు ద్రోహం చేశారని ఆరోపించారు. ఎన్‌డీఎస్‌ఏను రేవంత్ రెడ్డినో.. నేనో వేసింది కాదు. దేశంలో బెస్ట్ ఎక్స్‌పర్ట్స్ ఎన్‌డీఎస్‌ఏలో ఉన్నారు. మీరు అధికారంలో ఉన్నప్పుడే ఎన్‌డీఎస్‌ఏ వచ్చిందని చెప్పుకొచ్చారు. కాళేశ్వరంతో అద్భుతాలు సృష్టిస్తున్నాము అని చెప్పి లక్ష కోట్ల ప్రాజెక్ట్ కట్టారు..కాళేశ్వరం రైతుల కోసం కాదు జేబులు నింపుకునేందుకు కట్టారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు.

# పాకిస్తానీలు వెంటనే మీ దేశానికి వెళ్లండి - తెలంగాణ డీజీపీ

మొదటి పేజీ తరువాయి

కేంద్ర ప్రభుత్వ నిబంధనలు ప్రకారం పాకిస్తానీలు తమ దేశానికి వెళ్లిపోవాలి. ఒకవేళ అక్రమంగా తెలంగాణలో ఉంటే న్యాయపరంగా చర్యలు తీసుకుంటాం' అని డీజీపీ జితేందర్ హెచ్చరించారు.కాగా, భారత్‌లోని పాక్ పౌరులకు కేంద్ర మరోసారి హెచ్చరికలు జారీ చేసింది. దేశంలో ఉన్న పాక్ దేశస్తులు భారత్‌ను విడిచి వెళ్లిపోవాలని సూచించింది. జమ్మూకశ్మీర్ పహల్గాం ఉగ్రదాడిని భారత్ తీవ్రంగా ఖండిస్తోంది. పహల్గాం ఉగ్రదాడి వెనుక పాక్ హస్తం ఉందని, సీమాంతర ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న దాయాది దేశంపై కఠిన చర్యలు తీసుకుంటోంది.ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలో బుధవారం సమావేశమైన భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ తీసుకున్న ఐదు సంచలన నిర్ణయాల అమలుకు భారత్ వడివడిగా అడుగువేస్తోంది. వేగంగా చర్యలు తీసుకునే దిశగా ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా గురువారం పాక్ పౌరులకు జారీ చేసిన అన్నీ వీసాలను భారత్ రద్దు చేసింది. వెంటనే దేశం విడిచి వెళ్లిపోవాలని స్పష్టం చేసింది.

# దేశాన్ని చీల్చడమే ఉగ్రవాదుల లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

ఏమి జరుగుతోందో తెలుసుకుని, సాయం చేయడానికి ఇక్కడికి వచ్చాను. జమ్మూ కాశ్మీర్ ప్రజలు అందరూ ఈ భీకర దాడిని ఖండించారు. వారు దేశానికి పూర్తి మద్దతు ప్రకటించారు' అని రాహుల్ శ్రీనగర్‌లో విలేకరులతో చెప్పారు. శుక్రవారం ఉదయం శ్రీనగర్ చేరుకున్న కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ క్షతగాత్రుల గురించి వాకబు చేయడానికి బాదామిబాఘ్ కంటోన్మెంట్‌లో ఆర్మీ 92 బేస్ ఆసుపత్రిని సందర్శించారు. 'క్షతగాత్రుల్లో ఒకరిని పరామర్శించాను. తక్కినవారు వెనుకకు వెళ్లిపోయినందున వారిని కలుసుకోలేకపోయాను. కుటంబ సభ్యులను కోల్పోయిన ప్రతి ఒక్కరికీ నా సానుభూతి. దేశం సంఘటితంగా నిలుస్తున్నదని ప్రతి ఒక్కరికీ తెలియాలని అనుకుంటు-న్నా' అని రాహుల్ చెప్పారు. గురువారం ఢిల్లీలో జరిగిన అఖిల పక్ష సమావేశం గురించి రాహుల్ ప్రస్తావిస్తూ, మొత్తం ప్రతిపక్షాలు ఉగ్ర దాడిని ఖండించాయని, ప్రభుత్వానికి దన్నుగా ఉన్నాయని తెలిపారు. రాహుల్ జెకె లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హాను, ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాను కూడా కలుసుకున్నారు. పహల్‌గామ్‌లో పరిణామాల గురించి ఆయనకు వారిద్దరు వివరించారు. 'మా పార్టీ వారికి మద్దతు ఇవ్వబోతున్నదని వారిద్దరికీ హామీ ఇచ్చాను' అని రాహుల్ తెలియజేశారు. రాహుల్ అంతకుముందు వర్తకుల ప్రతినిధివర్గాన్ని, విద్యార్థుల నాయకులను, పర్యాటక రంగానికి సంబంధించినవారిని కలుసుకున్నారు.

# ఏడాదిలో హైదరాబాద్ మెట్రోకు రూ.625కోట్ల నష్టం

మొదటి పేజీ తరువాయి

అదేసమయంలో వివిధ ప్రాజెక్టులకు లోన్లు కట్టాల్సి వచ్చింది. ప్రయాణికుల సంఖ్య సాధారణ స్థాయి వచ్చేందుకు రెండేళ్లు పట్టింది. దీంతో హైదరాబాద్ మెట్రో పీకల్లోతు నష్టాల్లో కూరుకుపోయింది. ఇవన్నీ కలిపి రూ. 4828.55 కోట్ల నష్టం వాటిల్లింది. గతేడాది మెట్రో ఆస్తుల తాకట్టు కొంత నష్టాలను తగ్గించింది.టికెట్ల అమ్మకం, అడ్వర్టైజ్‌మెంట్ల ద్వారా మెట్రో రూ.1400కోట్ల ఆదాయం పొందినప్పటికీ అధిక వడ్డీలు మెట్రోను భారీ నష్టాల్లోకి నెట్టింది.

# 'భారత్ సమ్మిట్ చారిత్రాత్మకమైనది"

మొదటి పేజీ తరువాయి

'గ్లోబల్ జస్టిస్ కోసం ప్రపంచ దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు. సోషల్ జస్టిస్, శాంతి తదితర అంశాలపై సమ్మిట్ లో చర్చించారు. సామాజిక న్యాయం, అభివృద్ధిపై డెలిగేట్స్ తో చర్చించాం. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల పట్ల విదేశీ ప్రతినిధులు సంతోషం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ న్యాయ్ కార్యక్రమం పట్ల డెలిగేట్స్ హర్షం వ్యక్తం చేశారు. ఉగ్రవాదుల దాడికి నిరసనలో విదేశీ ప్రతినిధులు పాల్గొంటామని అన్నారు. కశ్మీర్ ఉగ్రవాద దాడిపై దేశ వ్యాప్తంగా నిరసనలు వ్యక్తం అవుతున్నాయి.నెక్లెస్ రోడ్డులో జరిగే కొవ్వొత్తుల ర్యాలీలో విదేశీ ప్రతినిధులు పాల్గొంటారు' అని మల్లు భట్టి విక్రమార్క తెలిపారు.

# వరుసగా రెండోరోజూ అదేపరిస్థితి

## నష్టాల్లో ముగసిన స్టాక్ మార్కెట్లు

భారత స్టాక్ మార్కెట్ సూచీలు వారాంతం శుక్రవారం)రెడ్ లో ముగిశాయి. మార్కెట్లు- నష్టాలతో ముగియడం వరుసగా ఇది రెండోరోజు. నిఫ్టీ 207.35 పాయింట్లు నష్టపోగా, సెన్సెక్స్ 588.90 పాయింట్లు పతనమైంది. అయితే, ఇవాళ ఐటీ స్టాక్స్ మెరుగ్గా రాణించడం విశేషం. ఐటీ- మినహా, మిగతా అన్ని రంగాలలో.. మీడియా, మెటల్, పీఎస్ యూ, -టెలికాం, పవర్, ఆయిల్ అండ్ గ్యాస్, రియాల్టీ 2 నుంచి 3 శాతం క్షీణించాయి. బిఎస్ఈ మిడ్ క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు ఒక్కొక్కటి 2.5 శాతం నష్టపోయాయి. యాక్సిస్ బ్యాంక్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, శ్రీరామ్ ఫైనాన్స్, అదానీ పోర్ట్స్, టెంట్ నిఫ్టీలో అత్యధికంగా నష్టపోయిన వాటిలో ఉన్నాయి. లాభపడిన వాటిలో ఎస్బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, ఇన్ఫోసిస్, టీ-సీఎస్, -టె-క్ మహీంద్రా, ఇండస్ఇండ్ బ్యాంక్ ఉన్నాయి. కొత్త డెరవేటివ్ సిరీస్ మొదలైన మొదటి రోజు మార్కెట్లు- బలహీనంగా ముగిశాయి. ప్రధానంగా భారత్ - పాకిస్తాన్ మధ్య పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల కారణంగా మార్కెట్లో నష్టాలు కనిపించాయి. ఇవాళ ఉదయం మార్కెట్లు- మంచి గ్యాప్ అప్ తో ప్రారంభమైనప్పటికీ తర్వాత భారీ నష్టాలలోకి జారుకున్నాయి. నిఫ్టీ, సెన్సెక్స్ సెషన్ మొదటి అర్ధభాగంలో పదునైన క్షీణతను చూసింది. అయితే, కొన్ని హెవీవెయిట్ స్టాక్‌లు పుంజుకోవడంతో రెండవ సెషన్ కొంతమేర నష్టాలు తగ్గడానికి సహాయపడింది. చివరికి, నిఫ్టీ ఇండెక్స్ 0.86శాతం తగ్గి 24,039.35 వద్ద స్థిరపడింది. ఇవాళ అన్ని రంగాలు చాలా వరకు రెడ్‌లో ట్రేడ్ అయ్యాయి. రియాల్టీ, ఫార్మా, ఎనర్జీ టాప్ లూజర్‌లుగా నిలువగా, నిఫ్టీ మిడ్‌క్యాప్ మరియు స్మాల్ క్యాప్ సూచీలు రెండూ ఒక్కొక్కటి రెండు శాతం మించి నష్టాలతో ముగియడంతో బ్రాడర్ మార్కెట్లలో ఒత్తిడి మరింత స్పష్టంగా కనిపించింది. పెరిగిన భౌగోళిక రాజకీయ అనిశ్చితి పెట్టు-బడిదారులను రిస్క్-ఆఫ్ విధానాన్ని అవలంబించడానికి ఉసికొల్పింది. మరోవైపు మొన్నటి వరకూ సాగిన బుల్ ర్యాలీ తర్వాత మదుపర్లు లాభాల బుకింగ్‌కు చూడ్డంతో ఈ పరిస్థితి
ఎదురైంది.

# కేంద్ర నిర్ణయానికి సంపూర్ణ మద్దతు

## ప్రధాని మోడీతో సిఎం చంద్రబాబు

పహల్గాం దుర్ఘటననేపథ్యంలో కేంద్రం తీసుకునే ఎటువంటి చర్యలకైనా తమ మద్దతు ఉంటుందని, దీనికి కట్టుబడి ఉన్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. శుక్రవారం ఆయన ప్రధాని మోడీతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మే 2వ తేదీన ఏపి రాజధాని అమరావతి పునర్నిర్మాణం పనులకు శంఖుస్థాపన కార్యక్రమం జరగనుంది.. ఈ శంఖుస్థాపన చేసేందుకు రావాలని ప్రధానికి సీఎం చంద్రబాబు ఆహ్వానం పలికారు. గత బడ్జెట్ సమావేశాల్లో ఏపీ రాజధాని అమరావతి నిర్మాణం కోసం 15 వేల కోట్ల రూపాయలు సమకూర్చనున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటన విడుదల చేసింది. కాగా, లక్ష కోట్ల రూపాయల ప్రాజెక్టులకు ప్రధాని మోడీ శంకుస్థాపన చేయనున్నారు. వివిధ మంత్రిత్వ శాఖల ద్వారా అమరావతి పునర్ నిర్మాణానికి తోడ్పాటు-ను అందించాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని సీఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు.కాగా, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీతో సీఎం చంద్రబాబు భేటీ- ముగిసింది. ఇరువురు మధ్య సుమారు గంట పాటు- కీలక చర్చలు జరిగాయి. పెహల్గామ్ ఉగ్రదాడి, తదనంతర పరిణామాలపై ఇరువురు నేతల మధ్య చర్చ కొనసాగింది. కేంద్ర ప్రభుత్వం తీసుకునే ప్రతి చర్యకు, నిర్ణయాలకు ఏపీ ప్రభుత్వం పూర్తి మద్దతు ఇస్తుందని ప్రధానికి సీఎం చంద్రబాబు తేల్చి చెప్పారు.

# పాక్ హ్యాకర్ల పన్నాగం

## ఆర్మీ కాలేజీ వెబ్‌సైట్ హ్యాక్

పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత ఇండియా, పాకిస్తాన్ దేశాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. పాకిస్తాన్‌కు బుద్ధి చెప్పే ప్రయత్నంలో భారత ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. పాకిస్తానీల వీసాలను రద్దు చేసింది. సింధు జలాల సరఫరాను కూడా నిలిపివేసింది. భారత్ తీసుకునే నిర్ణయాలతో పాకిస్తాన్ అతలాకుతలం అవుతోంది. అయితే ఇంత జరుగుతున్నా పాకిస్తాన్‌కు మాత్రం బుద్ధిరావటం లేదు. పాడు పనులు చేస్తూనే ఉంది. పాకిస్తాన్‌కు చెందిన కొందరు హ్యాకర్లు .. ఆర్మీకి చెందిన కాలేజీ వెబ్ సైట్‌ను హ్యాక్ చేశారు. ఆర్మీ వర్గాల సమాచారం ప్రకారం.. ఆర్మీ వెల్ఫేర్ ఎడ్యుకేషన్ సొసైటీ-కి చెందిన ఆర్మీ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ వెబ్ సైట్‌ను పాకిస్తాన్‌కు చెందినట్లు-గా భావిస్తున్న కొందరు హ్యాకర్లు హ్యాక్ చేశారు. అంతేకాదు.. ' యూ ఆర్ హ్యాక్డ్ ' అంటూ వెబ్ సైట్ హోం పేజీలో ఓ మెసేజ్‌ను కూడా వదిలారు. అందులో 'టీ-మ్ ఇంసేన్ పాక్' అని ఉంది. ఈ నేపథ్యంలో ఆర్మీ వర్గాలు అప్రమత్తం అయ్యాయి. ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీ-ం సాయం తీసుకుంటామని స్పష్టం చేశాయి. గతంలోనూ టీ-మ్ ఇంసేన్ పాక్ గ్రూపు సైబర్ దాడులకు పాల్పడినట్లు- తెలుస్తోంది. భారత ప్రభుత్వ, ఇతర వెబ్ సైట్లను హ్యాక్ చేయడానికి ఈ గ్రూపు ప్రయత్నించింది. 2023 జీ20 సమ్మిట్ సమయంలోనూ ప్రభుత్వ వెబ్ సైట్‌ను టార్గెట్ చేసినట్లు- తెలుస్తోంది. తరచుగా సైబర్ దాడులకు పాల్పడుతూ విఫలం అవుతూ వస్తోంది.

# మహిళా చట్టాలపై అవగాహన కల్పిస్తూ రక్షణగా నిలుస్తున్న షి టీమ్,భరోసా సెంటర్

## - విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**జగిత్యాల (మన వెలుగు) ఏప్రిల్ 25 :**
జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలో గల నర్సింగ్ కళాశాలలో షీ టీం, ఎహెచ్టీ యూ , భరోసా టీమ్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు అవగాహ న సదస్సు నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఒకవేళ సైబర్ నేరానికి గురి అయినట్లయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930కి లేదా డయల్ 100 కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని అవగాహన కల్పించారు. సైబర్ నేరాల గురించి విద్యార్థులు తమ ఇంట్లో ఉన్న తల్లిదండ్రులకు ఇరుగుపొరుగు వారికి సైబర్ నేరాల పట్ల అవగాహన




కల్పించాలని సూచించారు.అదేవిధంగా జిల్లాలో మహిళలు హక్కులు , రక్షణకు షీ టీం ప్రత్యేకంగా పనిచేస్తుందన్నారు. విద్యార్థినులను వేధింపులకు గురిచేసిన, ర్యాగింగ్ చేసిన కఠిన చర్యలు ఉంటాయని స్కూల్లో, కళాశాలలో, బస్టాప్ ఇతర నిర్మాణ ప్రాంతాలు ఎవరైనా అమ్మాయిలను వేధిస్తే షీ టీం పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ 87126 70783 కు లేదా డయాల్ 100




కు కాల్ చేయాలన్నారు. అదే విధంగా షీ టీం పని విధానం, పొక్సో ఆక్ట్, ఈవిటిజింగ్, ర్యాగింగ్,గుడ్ టచ్, బ్యాడ్ టచ్, అమ్మాయిల వేధింపులు, పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సిసిఎస్ ఎస్.ఐ రవీందర్, మహిళా కానిస్టేబుల్స్ సౌజన్య, భరోసా సిబ్బంది, మరియు ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# దోమల నివారణే మనందరి లక్ష్యం

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) ఏప్రిల్ 25:**
జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా స్థాయి ర్యాలీని నిజామాబాద్ నగరంలోని స్థానిక దుబ్బ పట్టణ ఆరోగ్య కేంద్రం వద్ద జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి రాజశ్రీ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా దుబ్బ ప్రాంత వీధుల్లో ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా దోమల నివారణ పై మనందరి పంతం దోమల అంతం,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుదాం,నీటి నిల్వలను తొలగించి,మన ఆరోగ్యం మన చేతుల్లో,దోమలు పుట్టకుండా దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోండి,దోమతెరలను వాడండి,లాంటి నినాదాలు చేస్తూ అవగాహన ర్యాలీనీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం దుబ్బా పట్టణ ఆరోగ్య కేంద్రం యందు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా డి ఎం హెచ్ ఓ మాట్లాడుతూ దోమల వల్ల వ్యాపించే మలేరియా,డెంగ్యూ,చికెన్ గున్యా, ఫైలేరియా,మెదడువాపు లాంటి వ్యాధులను అరికట్టాలని సూచించారు. దోమల నివారణకై తిరిగి పెట్టుబడులు పెట్టాలని,తిరిగి ఊహించాలని,తిరిగి ప్రతి




ఒక్కరిని ప్రేరేపించేలా చర్యలు చేపట్టేల ఈ సంవత్సరం నినాదం ఉందన్నారు. ఆశాలు ఏఎన్ఎంలు ప్రతిరోజు గృహ సందర్శనలో ఏ రకమైన జ్వరం అయినా రక్తనమోనాలు సేకరించి,మలేరియా నిర్ధారణ పరీక్షలు నిర్వహించి చికిత్స అందించాలని తెలియజేశారు. అదేవిధంగా ఫీవర్ సర్వేను నిర్వహిస్తూ ప్రతి శుక్రవారం నీటి నిల్వలను తొలగించుటకై ఫ్రైడే డ్రైడే ని నిర్వహించాలని,యాంటీ లార్వల్ మెజర్స్ ను క్రమం తప్పకుండా చేస్తూ దోమల నివారణ కై అబెట్ టెమీపాస్ లాంటివి స్ప్రే చేయాలన్నారు. జిల్లా కీటక జనీత వ్యాధుల నియంత్రణ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ మాట్లాడుతూ జిల్లాలో గత మూడు సంవత్సరాలుగా ఒక్క మలేరియా కేసు నమోదు కాలేదని మలేరియా




నిర్మూలనకై పకడ్బందీ గా చర్యలు తీసు కుంటున్నామన్నారు. రాష్ట్రంలో గత మూడు సంవత్సరాల నుండి ఒక్క మలేరియా కేసు నమోదు కాని మూడు జిల్లాల్లో నిజామాబాద్ ఒకటి అని తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో వైద్యాధికారినిలు డాక్టర్ శ్రీలత,డాక్టర్ సుసేన,డాక్టర్ శిఖరా,డాక్టర్ చంద్రకళ,జిల్లా ఆరోగ్య విద్య బోధకులు ఘన్పూర్ వెంకటేశ్వర్లు,అసిస్టెంట్ మలేరియా అధికారి మహమ్మద్ సలీం,సబ్ యూనిట్ అధికారి గోవర్ధన్,హెచ్ ఇ ఓ లు నటరాజ్,సంతోష్, లింగారెడ్డి,నాగరాజు,ఆరోగ్య పర్యవేక్షకులు శాంతా కుమారి,స్వామి,మధుసూదన్,ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు మలేరియా సిబ్బంది పాల్గొన్నారు.

# భూ హక్కుల పై రైతులకు భద్రత కల్పించేలా భూ భారతి చట్టం రూపకల్పన.....

## పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు

కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో శుక్రవారం రోజున నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గారితో మరియు అదనపు కలెక్టర్ డి.వేణు గారితో కలిసి పాల్గొన్న గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణా రావు
భూ భారతి చట్టం లోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.
పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ..
గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి వ్యవస్థ వల్ల ఇబ్బంది పడని రైతు ఎవరూ లేరని అన్నారు. 15 నెలల నుంచి క్షుణ్ణంగా అధ్యయనం చేసి పేద ప్రజలకు న్యాయం జరిగేలా భూ భారతి చట్టం ప్రవేశ పెట్టారని అన్నారు.
భూ భారతి చట్టం ప్రవేశం పెట్టడమే కాకుండా అధికారులను గ్రామాలకు పంపి భూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని అన్నారు.
పెద్దపెల్లి నియోజకవర్గం లో రైతులు పండించిన సన్న ధాన్యం నేడు మంచిర్యాల ,ఆసిఫాబాద్ ,సిరిసిల్ల జిల్లాలకు కూడా తరలిస్తున్నామని అన్నారు. యాసంగి సీజన్ లో కూడా ప్రభుత్వం క్వింటాల్ వడ్లకు 500 రూపాయల బోనస్ అందిస్తుందని అన్నారు.
ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య , తహసిల్దార్ జగదీశ్వర్ , రైతులు, ప్రజా ప్రతినిధులు, వివిధ వర్గాల ప్రజలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.
అనంతరం నిరుపేదలకు మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు.....
లిఇంటి నిర్మాణ ప్రతి దశలో ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుంది



లిఇందిరమ్మ ఇండ్ల కోసం గ్రీన్ ఛానల్ ద్వారా నిధుల విడుదల
లి4 విడత లలో ఇందిరమ్మ ఇండ్లకు నిధుల విడుదల
పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణా రావు
కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో నిర్మించిన మోడల్ ఇందిరమ్మ ఇంటిని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గారితో మరియు స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన గౌరవ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు
ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు గారు మాట్లాడుతూ..
10 సంవత్సరాల గత ప్రభుత్వ హయాంలో ప్రజలు పడిన ఇబ్బందులు గమనించి ప్రజా ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ ఇండ్ల అందించాలని లక్ష్యంతో 4 లక్షల 50 వేల ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని , ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3,500 ఇండ్లు మంజూరు చేశామని అన్నారు.
ఇందిరమ్మ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమని అన్నారు. గతంలో 2004 నుంచి 2014 మధ్యలో సుమారు 23 లక్షల ఇందిరమ్మ ఇండ్ల కట్టించామని . ఇంటిలో నివసించే ప్రజలే నిర్మాణం చేసుకునేలా ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, ఇంటి నిర్మాణానికి ఎటువంటి నిబంధనలు లేవని, 400 చదరపు అడుగులు తగ్గకుండా స్థలంలో ఒక బాత్ రూమ్, ఒక కిచెన్ ఉండేలా నిర్మాణం చేసుకోవాలని తెలిపారు.
పేదలకు 4 విడత లలో ఇందిరమ్మ ఇండ్ల ఆర్థిక సహాయం అందుతుందని, ఫౌండేషన్ వేసిన తర్వాత లక్ష రూపాయలు, కిటికిలు వేసిన తర్వాత లక్ష పాతిక వేలు, స్లాబ్ దశ చేరిన తర్వాత లక్ష 75 వేల రూపాయలు , ఇండ్లు పూర్తి చేసిన తర్వాత మరో లక్ష రూపాయల మొత్తం ఐదు లక్షల సహాయం పేదలకు ఇంటి కోసం అందుతుందని అన్నారు.
ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఆర్థికంగా ఎటువంటి ఇబ్బందులు ఉన్న గ్రీన్ ఛానల్ లో నిధులు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతులకు ఇచ్చిన మాట మేరకు దేశంలో ఎక్కడా లేని విధంగా ఒకే సారి 20 వేల కోట్ల రైతు రుణాలను మాఫీ చేశామని అన్నారు. 500 రూపాయల గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచితంగా బస్సులలో ప్రయాణం వంటి పథకాలను అమలు చేశామని ఎమ్మెల్యే గుర్తు చేశారు.
నిరుద్యోగ యువతకు దేశంలో ఎక్కడా లేనివిధంగా మొదటి సంవత్సరంలోనే 56 వేల ఉద్యోగాలను కల్పించామని అన్నారు. గత ప్రభుత్వం పెండింగ్ లో పెట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలను సైతం పూర్తి చేసి పేదలకు అందిస్తున్నామని తెలిపారు.
గురుకుల పాఠశాలలోని విద్యార్థులకు డైట్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు భారీగా పెంచామని అన్నారు. గతంలో ప్రభుత్వాలు తెచ్చిన అప్పులకు వడ్డీలు కడుతూ ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని, పేదల అభివృద్ధికి కోసం పనిచేసే ప్రభుత్వానికి ప్రజల ఆశీస్సులు అందించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.
ఈ కార్యక్రమంలో ఆర్డీఓ బి.గంగయ్య,ప్రాజెక్ట్ డైరెక్టర్ హౌసింగ్ రాజేశ్వర్, తహసీల్దార్, ఎంపీడీఓ మరియు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మరియు మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీ లు మరియు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ సంరక్షణ పాదయాత్ర కార్యక్రమంలో పాల్గొన్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు

**మెట్ పల్లి రూరల్ (మన వెలుగు) ఏప్రిల్ 25 :**
జగిత్యాల జిల్లాలోని కోరుట్ల నియోజకవర్గంలోని మెట్ పల్లి మండలంలో వేంపేట్ మరియు చింతలపేట గ్రామాలలో జై బాపు ,జై భీమ్ ,జై సంవిధాన్ భాగంగా




రాజ్యాంగ సంరక్షణ పాదయాత్ర కార్యక్రమంలో పాల్గొన్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరిమహేందర్ రెడ్డి, వేంపేట గ్రామ శాఖ అధ్యక్షుడు రాజా రెడ్డి, చింతలపేట గ్రామశాఖ అధ్యక్షుడు, మహిపాల్, యాదవ్, మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు అల్లూరి సురేందర్ రెడ్డి, గోపిడి ముత్యం, మాల,గోసంగి సంగా అధ్యక్షులు ఎర్ర మారుతి, గంగాధర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పల్లి శేఖర్ గౌడ్, గోరుమంతుల ప్రవీణ్, కొమ్ముల రాజేశ్వర్ రెడ్డి, తుమ్మల లింగారెడ్డి, గొల్ల సర్పంచ్, మాజీ ఎంపీటీసీ మాదరి భూమయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పెంటపర్తి శ్రీను, మారంపల్లి రమేష్, అల్లూరి సుకుమార్ రెడ్డి, ఏలేటి తిరుపతి, పందిరి శ్రీనివాస్, కొమ్ముల మహేందర్, చుక్కబొట్ల సుమన్, కుదురుపాక ముఖేష్, ముసుకు శంకర్ రెడ్డి, రావుట్ల నర్సయ్య ,నాయిని నారాయణ, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పహల్గాం ఘటనను ఖండిస్తూ నల్ల బ్యాడ్జీలతో నిరసన




**మెట్ పల్లి (మన వెలుగు) ఏప్రిల్ 25 :**
జమ్మూ, కాశ్మీర్లోని పెహల్గామ్ లో ఇటీవల జరిగిన అమానవీయ సంఘటనకు నిరసనగా శుక్రవారం మెట్పల్లిలోని మదీనా మజీద్ వద్ద బర్కత్పురా యూత్ ఆధ్వర్యంలో ముస్లింలు నల్ల రిబ్బన్లు ధరించి నిరసన తెలిపారు. ఈ మేరకు ముస్లిం మత పెద్ద ముఫ్తి అబుబాకర్ మాట్లాడుతూ.. జమ్మూ, కాశ్మీర్ లో జరిగిన ఘటన మమ్మల్ని ఎంతగానో బాధించిందని, దీన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కొందరు తమ రాజకీయ స్వార్థం కోసం ముస్లింలను తూలనాడుతూ, అవమాన పరుస్తున్నారని ఇది తమనెంతో మానసిక క్షోభ కు గురి చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇస్లాంలో ఒక మనిషిని అకారణంగా చంపితే సమస్త మానవాళిని చంపినట్టు అని, ఏదైనా హాని కలిగించే వస్తువు రోడ్డుకు అడ్డంగా ఉంటే దాన్ని తొలగించాలని ఇస్లాం చెప్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బర్కత్పుర యూత్ అధ్యక్షుడు కాజా అజీమ్, బర్కత్పుర సీనియర్లు మహ్మద్ రైస్, యూత్ ఉపాధ్యక్షులు మహ్మద్ సమీర్, మమ్మద్ వాసే, సిరాజ్, సలీం, రాశాద్, ఖాదీర్, జానీ, సమీర్, బాషా, హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# హిందువులపై ఇంత కక్ష ఎందుకు

## - ప్రకృతి ప్రేమికుడు కోలా రవీందర్



**కుత్బుల్లాపూర్ (మన వెలుగు) ఏప్రిల్ 25 :**
కుత్బుల్లాపూర్ మున్సిపాలిటీ సూరారం సబ్ రిజిస్టర్ ఆఫీస్ లో పహెల్గామ్ ఉగ్ర దాడి ప్రాణాలు కోల్పోయిన వారికీ 2 నిముషాలు మౌనం పాటించి ఈ సందర్భంగా రవీందర్ ముదిరాజ్ మాట్లాడుతూ ఇలా హిందువులపై ఉగ్ర దాడి జరగడం చాలా బాధాకరం కులం, మతం ఆడకుండా కేవలం హిందువులపై పైశాచికంగా కాల్పులు జరపడం గోరం ఉగ్రవాదులు జరిపిన దుశ్చర్యను ఖండిస్తూ అమరులైన 28 మంది కుటుంబ సభ్యుల ప్రాణాలు కోల్పోయిన వారికీ మా ప్రఘడా సానుభూతి తెలియచేస్తున్నాము అన్నారు అలాగే ఈ ఘటన చేసిన వారిని నడి రోడ్డు లో ఎన్కౌంటర్ చేయాలి అని కోరుతున్నాం దాడికి నిరసనగా సూరారం లోని సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఉన్న డాక్యుమెంట్ రైటర్లు నల్ల బ్యాచులు ధరించి నిరసన తెలిపారు.

# పహల్గంలో దాడిని ఖండిస్తూ జగిత్యాల వాకర్స్ నిరసన



**జగిత్యాల (మన వెలుగు) ఏప్రిల్ 25 :**
జగిత్యాల పట్టణంలోని శుక్రవారం ఉదయం వివేకానంద స్టేడియం,ఎస్.కె.ఎన్. ఆర్, మున్సిపల్ పార్క్, ధరూర్ క్యాంపు వాకర్స్ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో జమ్మూకాశ్మీర్ పహల్గం లో పర్యాటకుల పై జరిగిన ముష్కర దాడి పై నిరసన చేపట్టారు.వాకర్ సభ్యులు స్వచ్ఛందంగా పాల్గొని సుమారు 500 బైక్స్ పై తహసీల్ చౌక్, కొత్తబాస్టాండ్, టవర్ క్లక్, గంజ్, హనుమాన్ వాడ ఎస్.కె.ఎన్. ఆర్ మీదుగా పాత బస్టాండ్ వరకు బైక్ ర్యాలీ చేపట్టి ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నినాదలు చేసారు.అంతకు ముందు వాకర్స్ తహసీల్ చౌక్ లో ఉగ్రవాద చర్యకు మృతి చెందిన వారికి సంతాపంగా 2 నిముషాలు మౌనం పాటించారు.వాకర్స్ మాట్లాడుతూ పర్యాటకు ల పై పాశవిక దాడికి పాల్పడ్డ ఉగ్రవాధులను కఠినంగా శిక్షించాలని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులుమరియు ప్రధాన కార్యదర్శులు కార్యవర్గ సభ్యులు మరియు దాదాపు 600 మంది పైచిలుకు పాల్గొన్నారు

# ప్రశంసా పత్రాలు మరియు నగదు రివార్డులు

సివి ఆనంద్, ఐపిఎస్, డిజి & కమీషనర్ ఆఫ్ పోలీస్, హైదరాబాద్ సిటీ హైదరాబాద్ నార్కోటిక్స్ ఎన్ఫోర్స్‌మెంట్ వింగ్ (HNEW) పోలీసు సిబ్బంది యొక్క అత్యుత్తమ పనిని గుర్తించి, వారికి శుక్రవారం రోజున ప్రశంసా పత్రాలు మరియు నగదు బహుమతిని బషీర్ బాగ్‌లోని పోలీస్ కమీషనర్ కార్యాలయంలో అందజేశారు. ప్రత్యేకంగా, జిఎస్ డేనియల్ శాంతి కుమార్, ఇన్స్పెక్టర్ HNEW టీమ్-1 మరియు శ్రీ. కె. శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ హెచ్‌న్యూ టీమ్-II లు మాదకద్రవ్యాల రంగంలో ప్రశంసనీయమైన కృషికి గానూ మరియు వారితో పాటు( 80 ) సంబంధిత బృందం సభ్యులకు అవార్డు లభించింది. హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నార్కోటిక్ డ్రగ్స్ (ఎన్‌డిపిఎస్) చట్టం కింద ముగ్గురు



ప్రధాన డ్రగ్ కింగ్‌పిన్‌లను అరెస్టు చేయడంతో పాటు 36 కేసులను విజయవంతంగా పరిష్కరించినందుకు మరియు వారి అసాధారణ పనితీరు మరియు ఉన్నత స్థాయి వృత్తి నైపుణ్యానికి గుర్తింపుగా బృందాలకు ప్రశంసా పత్రాలు మరియు నగదు రివార్డులు అందించబడ్డాయి.

సివి ఆనంద్, ఐపిఎస్ డిజి & కమీషనర్ ఆఫ్ పోలీస్, హైదరాబాద్ సిటీ గారు హైదరాబాద్ నార్కోటిక్స్ ఎన్ఫోర్స్‌మెంట్ వింగ్ యొక్క అంకితభావం, నగరంలో డ్రగ్స్ వ్యాపారాన్ని ఎదుర్కోవడంలో వారి కీలక పాత్రను మరియు అధికారులు నైపుణ్యంతో కూడిన దర్యాప్తు పద్ధతులను అవలంబిస్తూ, చట్టానికి లోబడి పనిచేసినందుకు వారిని ప్రశంసించినారు.

"ముఖ్యమైన డ్రగ్ కింగ్‌పిన్‌ల తో సహా ఈ ముఖ్యమైన 36 డ్రగ్ కేసులను విజయవంతంగా పరిష్కరించడం HNEW వింగ్ సిబ్బంది యొక్క వృత్తి నైపుణ్యం మరియు కృషికి శక్తివంతమైన నిదర్శనం" అని కమిషనర్ ఆనంద్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమములో .వైవిఎస్.సుధీంద్ర డిసిపి టాస్క్ ఫోర్స్ మరియు శ్రీ.అందె శ్రీనివాస రావు, అడిషినల్ డిసిపి టాస్క్ ఫోర్స్ హైదరాబాదులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాలను కాంగ్రెస్ మోసం చేసింది

### మాజీ మంత్రి జి .జగదీష్ రెడ్డి ప్రెస్ మీట్ ఏ తెలంగాణ భవన్

ఈ నెల 27 న పార్టీ రజతోత్సవ సభ కు వరంగల్ లో ఏర్పాట్లు పూర్తయ్యాయి
..రాష్ట్రం లో ఏ ప్రాంతం నుంచైనా ఎల్కతుర్తి కి సజావుగా చేరుకునేట్టు ఏర్పాట్లు చేశాము
..కేసీఆర్ ప్రతి రోజూ సభా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు
..1200 ఎకరాల్లో పార్కింగ్ ఏర్పాట్లు చేశాం
...కాంగ్రెస్ వ్యతిరేక సభ గా ప్రజలు భావించి స్వచ్చంధంగా రావడానికి ఏర్పాట్లు చేసుకుంటున్నారు
..అన్ని వర్గాలను కాంగ్రెస్ మోసం చేసింది
..కాంగ్రెస్ పై ప్రజలు కసి తో ఉన్నారు
...ఇది పార్టీ సభ కన్నా ఎక్కువ తమ సొంత సభగా ప్రజలు భావిస్తున్నారు
...ఏ పార్టీ సభ కు ఇంత ఆదరణ వ్యక్తం కాలేదు
...మా సభ లు గతంలో ఎన్నో విజయవంతం అయ్యాయి
.మా సభ రికార్డులు మేమే బద్దలు కొట్టాం
..ఎల్కతుర్తి మట్టిని ముట్టుకోవాలనే తపన ప్రజల్లో కనిపిస్తోంది
...వృద్దులు కూడా సభ కు రావాలనే ఉత్సాహం లో ఉన్నారు
..అయితే ఎండల దృష్ట్యా మేమే వారిని వారిస్తున్నాం
..రైతులు ,మహిళలు ,యువత లో ఉత్సాహం ఎక్కువగా ఉంది
...కాంగ్రెస్ బీజేపీ లకు మా సభ పై దుగ్ధ ఉంది
..కాంగ్రెస్ బీజేపీ లు సభలు జరుపుకుంటున్నా వాటిపై చర్చలేదు
..సభకు జాతర లా ప్రజలు కదులుతుంటే కాంగ్రెస్ బీజేపీ లు ఓర్చుకోలేక పోతున్నాయి
..టీ ఆర్ ఎస్ ,బీ ఆర్ ఎస్ ల చర్చ అనవసరం
..గులాబీ జెండా ,కేసీఆర్ లనే ప్రజలు చూస్తున్నారు
..సమ్మక్క సారక్క జాతరను తలపించేలా సభ ఉంటుంది
..సభ కచ్చితంగా విజయవంతం అవుతుంది .లెక్కకు మించి జనం వస్తారు
...దూర ప్రాంతాల నుంచి సభ కు వచ్చే వారు ముందుగానే బయలు దేరాలి
...ప్రతి గ్రామం నుంచి ప్రజలు సభకు వస్తారు
...మేడిగడ్డ ,కాళేశ్వరం ,సుందిళ్ల పై ఎన్ డి ఎస్ ఏ ఇచ్చిన రిపోర్టు ఎన్డీఏ రిపోర్ట్
...కాంగ్రెస్ బీజేపీ లు కలిసి ఇచ్చిన నివేదిక అది
...ఎన్నికలపుడు హడావుడి చేశారు .మళ్ళీ ఇపుడు చేస్తున్నారు
...కేసీఆర్ ను దెబ్బ తీసేందుకు ఈ రిపోర్ట్ ఇచ్చారు
..బడే భాయ్ చోటే భాయ్ నాటకం లో భాగంగా ఈ రిపోర్ట్ ఇచ్చారు
..అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలకు ముందు ఇలాంటి రిపోర్టే ఇచ్చారు
..అది పనికి మాలిన నివేదిక
...ఎన్ డి ఎస్ ఏ నివేదికను బీ ఆర్ ఎస్ శ్రేణులు పట్టించుకోవాల్సిన అవసరం లేదు
..శునకానందం ,క్షణికానందం కోసం కొందరు ఎన్ డీ ఎస్ ఏ రిపోర్టు ను సృష్టించారు
..గుజరాత్ లో నిర్మాణం కాకముందే కూలి 150 మంది చనిపోతే ఎన్ డి ఎస్ ఏ అక్కడకు ఎందుకు పోదు ?
..కేవలం కాళేశ్వరం కోసమేనా ఎన్ డి ఎస్ ఏ ను ఏర్పాటు చేసింది
..ఈ రిపోర్టు చెత్తబుట్ట లో వేయడానికే పనికొస్తుంది
..తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ బీజేపీ కుట్రలను అర్థం చేసుకోనంత అమాయకులు కారు
(ఈ ప్రెస్ మీట్ లోమాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ,ఓ .నరసింహా రెడ్డి ,జి .దేవి ప్రసాద్ ,కె .కిషోర్ గౌడ్ ,తుంగ బాలు ,ధర్మేందర్ ,సంజీవ రావు తదితరులు పాల్గొన్నారు )

# ప్రతి ఇంట్లో పండగ వాతావరణం ఉంది

### బీఆర్ఎస్ నేత గట్టు రాంచందర్ రావు ప్రెస్ మీట్ ఏ తెలంగాణ భవన్

ఈ నెల 27 న జరిగే బీ ఆర్ ఎస్ రజతోత్సవ సభ తెలంగాణకు పండగ లాంటిది
...ప్రతి ఇంట్లో పండగ వాతావరణం ఉంది
..కాంగ్రెస్ నేతలకు మాత్రం కళ్లు మండుతున్నాయి
..మరీ ముఖ్యంగా రేవంత్ రెడ్డి బ్యాచ్ బీ ఆర్ ఎస్ రజతోత్సవ సభ ను జీర్ణించుకోలేక పోతోంది
..భువన గిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి వైఖరి విచిత్రంగా ఉంది
..ఇది టీ ఆర్ ఎస్ రజతోత్సవ సభ నా బీ ఆర్ ఎస్ రజతోత్సవ సభనా అని ఆయన ప్రశ్నిస్తున్నారు
..ఇపుడున్న కాంగ్రెస్ పాత కాంగ్రెస్ ఒక్కటేనా ?
..1978 లో ఇందిరా కాంగ్రెస్ ఏర్పాటైంది
..కాంగ్రెస్ కు మూడు గుర్తులు మారాయి
..ఆవు దూడ ,కాడెడ్లు ,చేతి గుర్తు ఇలా మూడు సార్లు కాంగ్రెస్ గుర్తులు మారాయి
..ఇంతకు చామల జాతీయ కాంగ్రెస్ లో ఉన్నారా ఇందిరా కాంగ్రెస్ లో ఉన్నారా ?
..ఆరేండ్ల పాటు కాంగ్రెస్ నుంచి సస్పెండ్ అయిన వ్యక్తి చామల కిరణ్ కుమార్ రెడ్డి
..కాంగ్రెస్ నేతలకు పిచ్చి ముదిరింది
..టీ ఆర్ ఎస్ అయినా బీ ఆర్ ఎస్ అయినా తెలంగాణ పార్టీ గానే ప్రజలు గుర్తు పెట్టుకుంటారు .కారు గుర్తు యే మా గుర్తు
...కేసీఆర్ అధ్యక్ష పదవి నుంచి తప్పుకోవాలి అని ఇంకో కాంగ్రెస్ నేత అంటున్నారు
..రేవంత్ రెడ్డి సీఎం పదవి నుంచి తప్పుకుంటారా ?
..కాంగ్రెస్ నేతలు జై సోనియా అంటున్నారు జై తెలంగాణ అంటున్నారు
...ఇంకా నయం జై ఇటలీ అనడం లేదు
...తెలంగాణ మీద కాంగ్రెస్ కు ఎపుడూ ప్రేమ లేదు
..రేవంత్ రెడ్డి చంద్రబాబు ఎజెండా ను అమలు చేస్తున్నారు
..%అవన్ర% కి చంద్రబాబు భూములు కేటాయిస్తే అదే ఎజెండా ను రేవంత్ వేరొక్కరికి భూములు ఇవ్వడం ద్వారా అమలు చేస్తున్నారు
...రైతు భరోసా డబ్బులు వేయనందుకు వ్యవసాయ మంత్రి క్షమాపణ చెప్పారు
..క్షమాపణ ఎవరికి కావాలి ?చేతకాక పోతే తప్పుకోవాలి
...కేసీఆర్ ప్రసంగం వినేందుకు ఎల్కతుర్తి కి తండోప తండాలుగా ప్రజలు బయలుదేరబోతున్నారు
...సభ విజయవంతం అవుతుందని జీర్ణించుకోలేక కాంగ్రెస్ బీజేపీ లు తప్పుడు ప్రచారం చేస్తున్నాయి
...కాంగ్రెస్ బీజేపీ ల కుట్రలను తెలంగాణ ప్రజలు తిప్పికొడతారు
...ఇప్పటికైనా కాంగ్రెస్ బీజేపీలు కోడి గుడ్డు మీద ఈకలు పీకే ధోరణి మానుకోవాలి
...తెలంగాణ ను మళ్ళీ ఆంధ్రాతో కలిపే కుట్ర కు కాంగ్రెస్ నేతలు పావులు కదుపుతున్నారు

# మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ ఆధ్వర్యంలో KCR తెలంగాణ జాతిపిత పాటను విడుదల చేసిన



- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి

బంజారాహిల్స్ నందినగర్ నివాసంలో బీఆర్ఎస్ రజతోత్సవం సందర్భంగా తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డా.గాదరి కిశోర్ కుమార్ గారి ఆధ్వర్యంలో రూపొందించిన KCR తెలంగాణ జాతిపిత పాటను ఆవిష్కరించిన BRS పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ గారు, మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి
ఈ కార్యక్రమంలో BRS పార్టీ రాష్ట్ర నాయకులు దయాకర్ రెడ్డి, నేవూరి ధర్మేందర్ రెడ్డి, పల్లా ప్రవీణ్ రెడ్డి, వల్లమల్ల కృష్ణ, BRS రాష్ట్ర ఉపాధ్యక్షులు పడాల సతీష్, కల్లెట్లపల్లి శోభన్ బాబు తదితరులు
రచన: మానుకోట ప్రసాద్ ,
గానం: సాకేత్,
సంగీతం: మిథున్
DOP: అజయ్ కొడం
సహకారం: మద్దెల సందీప్

# కాళ్వేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్ కుటుంబానికి ఏటీఎం

### పాయల్ శంకర్, బిజెపి ఎమ్మెల్యే

కాళ్వేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్ కుటుంబానికి ఏటీఎంగా మారిందని మేం చేసిన విమర్శలు అక్షర సత్యాలని నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ ఎన్డీఎస్ఏ నివేదిక స్పష్టం చేస్తోంది.
లక్ష కోట్ల రూపాయల వెచ్చించి కట్టిన ఈ ప్రాజెక్టు వల్ల రైతుల పొలాల్లో నీళ్లు పారలేదు కానీ, కమిషన్ల రూపంలో అవినీతి సొమ్ము కేసీఆర్ కుటుంబంలో ఏరులై పారింది.
మేడిగడ్డ ఏడో బ్లాకు మరమ్మత్తుకు కూడా పనికిరాకుండా దెబ్బతిన్నదని ఎన్డీఎస్ఏ చెప్పిందంటే ఈ ప్రాజెక్టు పేరిట ఎంత ప్రజాధనం దుర్వినియోగం అయ్యిందో అర్థం చేసుకోవచ్చు. మేడిగడ్డ మాత్రమే కాదు, సుందిళ్ల, అన్నారం బ్యారేజ్ లు సైతం నాణ్యతారాహిత్యంగా, లోపభూయిష్టంగా ఉన్నాయంటే అవినీతి ఏ స్థాయిలో జరిగిందో ఊహించుకుంటేనే భయంగొల్పుతోంది.
ఈ ప్రాజెక్టుల్లో జరుగుతున్న అవకతవకలు, అవినీతి, అక్రమాలపై మేం అనేక సార్లు కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ, కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేశాం. దాని ఫలితంగా నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ విచారణ జరిపి, ఈ ప్రాజెక్టులోని లోపాలను వివరిస్తూ నివేదిక సమర్పించింది.
కేసీఆర్ లక్షల కోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డారని, అధికారంలోకి వచ్చాక జైల్లో వేస్తామని హామీ ఇచ్చిన రేవంత్.. సీఎం సీటులో కూర్చున్నాక ఆ విషయం మర్చిపోయారు. ఈ ప్రాజెక్టు అవినీతి నుంచి కేసీఆర్ కుటుంబంను తప్పించేందుకే ప్రయత్నిస్తున్నారు.
కమిటీలు, కమిషన్ల నియామకంతోనే సరిపెట్టుకుంటూ అసలు దోషులను వదిలేస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి, అక్రమాల బండారం పూర్తిగా బయటపడాలంటే సీబీఐ దర్యాప్తు కోరాలి.
లక్ష కోట్ల రూపాయల అవినీతికి పాల్పడిన ఈ కుంభకోణం వెనుక ఉన్నది

# సత్యవేడులో ఘనంగా ప్రింట్ మీడియా అసోసియేషన్ వార్షికోత్సవ వేడుకలు.





తిరుపతి జిల్లా సత్యవేడులో ప్రింట్ మీడియా అసోసియేషన్ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ప్రింట్ మీడియా అసోసియేషన్ ఏర్పాటయి ఏడేళ్లు పూర్తయి ఎనిమిదవ ఏటా అడుగుడుతున్న సందర్భంగా శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్లో వార్షికోత్సవ వేడుకలు జరుపుకున్నారు.పట్టణంలోని తంతి తపాలా శాఖకు ఎదురుగా ఉన్న ప్రెస్ క్లబ్లో శుక్రవారం సాయంత్రం సత్యవేడు ప్రింట్ మీడియా అధ్యక్షులు రామచంద్రయ్య ఆధ్వర్యంలో ఉపాధ్యక్షులు సోమిరెడ్డి,గౌరవ అధ్యక్షులు శ్రీనివాసరావు,ప్రధాన కార్యదర్శి సలీం భాష, సహాయక కార్యదర్శి అనిల్ కుమార్ తదితరులు వార్షికోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకోవడం జరిగింది.ఈ నేపథ్యంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రామచంద్రయ్య కేక్ కట్ చేసి వార్షికోత్సవ వేడుకలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రామచంద్రయ్య మాట్లాడుతూ ప్రింట్ మీడియా అసోసియేషన్ ఏర్పాటయి ఏడేళ్లు పూర్తయింది అన్నారు.ఇప్పటివరకు ప్రెస్ క్లబ్ మెట్లెక్కి చెప్పుకున్న ఎంతోమంది ప్రజల సమస్యలను వార్తా రూపంలో ఇచ్చి పరిష్కారానికి దోహదపడ్డామన్నారు.ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ముందు ముందు కూడా ఇదే స్ఫూర్తితో ముందుకెళ్తామన్నారు.

# దేశ ఐక్యతను సవాల్ చేస్తే.. ఊరుకోవద్దు: పహల్గాం ఉగ్రదాడిపై సల్మాన్ ఖుర్షిద్



హైదరాబాద్: దేశ ఐక్యతను పదే పదే ప్రశ్నించేందుకు ఎవరైనా ప్రయత్నిస్తే.. తగిన రీతిలో బుద్ధి చెప్పేందుకు కొన్ని నిర్దిష్ట చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్ర మాజీ విదేశాంగ శాఖ మంత్రి సల్మాన్ ఖుర్షిద్ (%ఞ్ఖ్ర్శీఝఱఅ ఖష్ట్రబతీంష్ట్రఱఱ%) సూచించారు. హైదరాబాద్ వేదికగా గ్లోబల్ జస్టిస్, సమానత్వం, ప్రగతిశీల సహకారంపై 100కి పైగా దేశాల ప్రాతినిధ్యంతో ప్రొగ్రెసివ్ అలెయెన్స్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరిగే భారత్ సమ్మిట్ 2025 సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'ఈటీవీ భారత్'తో ప్రత్యేకంగా మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన పహల్గాం ఉగ్రదాడి, తదనంతర పరిణామాలపై స్పందించారు. ఈ ఉగ్రదాడి తర్వాత భారత్, పాకిస్థాన్ మధ్య పెరిగిన ఉద్రిక్తతలపై మాట్లాడుతూ "ఇది తప్పుల గురించి మాట్లాడాల్సిన సమయం కాదు. జాతీయ ఐక్యతను ప్రదర్శించే సమయం. ఇది మన దేశంపై జరిగిన దాడి. మన సోదరభావం, సామరస్యత, సంస్కృతికి సవాల్. దేశ ప్రజలందరితో పాటు రాజకీయ పార్టీలు పూర్తిస్థాయిలో ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని నిశ్చయించుకున్నాయి. ఈ సమయంలో కేంద్రం నుంచి నిర్దిష్టమైన, దృఢమైన చర్యలు ఉంటాయని ఆశిస్తున్నాం" అని అన్నారు.
మా బిడ్డ బతికున్నాడా లేదా?: పాక్ చెరలో ఉన్న బీఎస్ఎఫ్ జవాను కుటుంబం ఆవేదన
పాక్‌తో సింధూ నదీ జలాల ఒప్పందాన్ని నిలిపివేయడంపై స్పందించిన ఖుర్షిద్.. పాక్‌ని దెబ్బకొట్టేలా ఇది కేవలం ఒక అడుగు మాత్రమే అని అన్నారు. కానీ, మనకు జరిగిన నష్టానికి ఇది ఓ నిర్ణయాత్మకమైన ప్రతిస్పందన అవుతుందని ఎవరూ విశ్వసించడంలేదని పేర్కొన్నారు. తర్వాత ఏం జరుగుతుందో వేచి చూడాల్సి ఉందని తెలిపారు. దేశ ప్రయోజనాల కోసం కేంద్రం ఎలాంటి చర్యలు తీసుకున్నా కాంగ్రెస్ పార్టీ పూర్తిస్థాయి మద్దతు ఇస్తుందని తాము ఇప్పటికే చెప్పామన్నారు.
బిహార్‌లోని మధుబనిలో నిన్న జరిగిన సభలో ప్రధాని నరేంద్ర మోదీ అకస్మాత్తుగా ఇంగ్లిష్‌లో ప్రసంగించడం అసెంబ్లీ ఎన్నికల వేళ రాజకీయ వ్యూహంలో భాగమా? అని వస్తోన్న ప్రశ్నలకు స్పందిస్తూ.. "ఇది ఎన్నికల ర్యాలీలు లేదా ఎన్నికల సమయం అని మేం అనుకోవడంలేదు. దేశ ఐక్యతపై దాడి జరిగింది. జాతీయ ఐక్యతను బలోపేతం చేయడం మనందరి బాధ్యత. రాహుల్ గాంధీ ఈరోజు ఇక్కడికి రావడానికి బదులుగా కశ్మీర్ వెళ్లడానికి కారణం కూడా ఇదే. గాయాలను నయం చేసేలా యావత్ దేశానికి సందేశం పంపడం కోసమే ఆయన అక్కడికి వెళ్లారు" అని ఖుర్షిద్ చెప్పారు.

# ఆర్మీ నర్సింగ్ కాలేజ్ వెబ్‌సైట్ హ్యాక్..




ఇంటర్నెట్ డెస్క్: పహల్గాంలో పాశవిక దాడికి పాల్పడిన ఉగ్రవాదులు.. భారత్‌ను మరింత రెచ్చగొట్టే చర్యలకు దిగుతున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో తాజాగా ఆర్మీ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ వెబ్‌సైట్ హ్యాక్‌కు గురైంది. పాకిస్థాన్‌కు చెందిన హ్యాకింగ్ బృందం ఈ చర్యకు పాల్పడినట్లు అనుమానిస్తున్నారు. రెండు దేశాల సిద్ధాంతంపై రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన హ్యాకర్లు.. హోం పేజీలో ఓ ఇమేజ్‌ను పోస్టు చేశారు. దీనిని ఆర్మీ వర్గాలు అధికారికంగా ధ్రువీకరించాల్సి ఉంది. అయితే, ఇప్పటికే దీన్ని పరిష్కరించేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టినట్లు సమాచారం.
మా బిడ్డ బతికున్నాడా లేదా?: పాక్ చెరలో ఉన్న బీఎస్ఎఫ్ జవాను కుటుంబం ఆవేదన
జమ్మూకశ్మీర్‌లో ఉగ్రదాడితో పాకిస్థాన్‌కు సంబంధం ఉందని భారత్ పేర్కొన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఆ దేశ పౌరులను వెనక్కి పంపించడంతోపాటు సింధూ జలాల ఒప్పందం రద్దు, సరిహద్దు మూసివేత, దౌత్య సంబంధాలను తగ్గించుకోవడం వంటి చర్యలతో భారత్ దీటుగా స్పందిస్తోంది. దీంతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న దాయాది దేశం సరిహద్దుల్లో కవ్వింపు చర్యలకు పాల్పడుతోంది. తాజాగా అక్కడి హ్యాకర్లు కూడా భారత వెబ్‌సైట్‌లు లక్ష్యంగా రెచ్చగొట్టే ప్రకటనలు చేస్తుండటం గమనార్హం.

# ఆరోజు నాకెంతో ఆనందంగా అనిపించింది

నటుడు నాగచైతన్య ఫుడ్ బిజినెస్‌లో రాణిస్తోన్న విషయం తెలిసిందే. కొన్నేళ్ల క్రితం ఆయన నగరంలో 'షోయు' పేరుతో ఒక రెస్టరంట్ ప్రారంభించారు. దీనిని ఉద్దేశించి తాజాగా ఆయన ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. రుచికరమైన వంటకాలను అందించడమే తమ లక్ష్యం అన్నారు. అనంతరం ఆయన 'షోయు'ను ఉద్దేశించి ఇటీవల హీరో ఎన్టీఆర్ చేసిన వ్యాఖ్యలపై స్పందించారు."'దేవర' ప్రమోషన్స్‌లో భాగంగా ఇటీవల జపాన్‌కు వెళ్లిన ఎన్టీఆర్.. మా రెస్టరంట్ గురించి మాట్లాడారు. హైదరాబాద్‌లోని 'షోయు'లో జపనీస్ ఫుడ్ దొరుకుతుందని.. జపనీస్ ఫేమస్ ఫుడ్ సుషీ ఇక్కడ చాలా బాగుంటుందని ఆయన చెప్పారు. దానికి సంబంధించిన వీడియో చూసి ఆరోజు నాకెంతో ఆనందంగా అనిపించింది" అని చైతన్య చెప్పారు. 'షోయు' గురించి గతంలో చైతన్య మాట్లాడారు. "ప్రీమియం క్లౌడ్ కిచెన్ పెట్టాలని లాక్‌డౌన్‌లో ఆలోచన వచ్చింది. అలా పుట్టిందే మా రెస్టరంట్. ప్రస్తుతం మంచిగా సాగుతుంది" అని తెలిపారు.'తండేల్'తో ఈ ఏడాది ఆరంభంలోనే విజయాన్ని అందుకున్నారు నటుడు



నాగచైతన్య. ప్రస్తుతం తాను కార్తిక్ దండుతో చేయనున్న సినిమా కోసం వర్క్ చేస్తున్నట్లు తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు. మైథలాజికల్ థ్రిల్లర్ మూవీగా ఇది సిద్ధం కానుందని తెలిపారు. భారీ వీఎఫ్ఎక్స్ హంగులతో దీనిని రూపొందించనున్నామని తెలిపారు. నాగచైతన్య 24వ ప్రాజెక్ట్‌గా రానున్న ఈ సినిమా పేరు కూడా ఆయన ఇంటర్వ్యూలో చెప్పి.. తర్వాత నాలుక్కరచుకున్నారు. దీనికి సంబంధించిన క్లిప్ బయటకు వచ్చింది. అయితే అందులో టైటిల్‌ను మ్యూట్ చేశారు.

# అతడితో నా అనుబంధానికి పేరు పెట్టలేను

ఒక్క అంశం ఆధారంగా కెరీర్‌ను నిర్ణయించలేమని సమంత అన్నారు. తాజాగా కోలీవుడ్‌లో నిర్వహించిన గోల్డెన్ క్వీన్ పురస్కారాల్లో సమంత గోల్డెన్ క్వీన్‌గా అవార్డు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన కెరీర్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అలాగే దర్శకుడు, నటుడు రాహుల్ రవీంద్రన్‌తో తన అనుబంధాన్ని పంచుకున్నారు."నాకు ఆరోగ్యం బాగాలేనప్పుడు రాహుల్ నావెంటే ఉన్నాడు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ నాతోనే ఉంటూ జాగ్రత్తగా చూసుకున్నాడు. మా అనుబంధానికి పేరు పెట్టలేను. నా స్నేహితుడు, సోదరుడు, కుటుంబ సభ్యుడు, రక్తసంబంధీకుడా అని చెప్పలేను" అన్నారు. అభిమానుల గురించి మాట్లాడుతూ.. "ఇంతమంది అభిమానులను సొంతం చేసుకోవడం నా అదృష్టం. లక్‌తో పాటు నేను పడిన కష్టమే ఈరోజు ఇంతమంది అభిమానానికి కారణం. దేవుడిచ్చిన వరంగా భావిస్తాను. మనం తీసుకునే ఒక్క నిర్ణయాన్ని దృష్టిలో ఉంచుకొని కెరీర్ ఎలా ఉంటుందో చెప్పలేం. ఒకవేళ ఎవరైనా అలా డిసైడ్ చేస్తే అది అబద్ధమే అవుతుంది. తెలిసి, తెలియక తీసుకున్న ఎన్నో నిర్ణయాలు కెరీర్‌పై ప్రభావం చూపుతాయి" అని సమంత తెలిపారు.

**సమంతతో సినిమా కచ్చితంగా తీస్తాను: సుధ కొంగర**

ఈ కార్యక్రమంలో దర్శకురాలు సుధ కొంగర మాట్లాడుతూ సమంతపై ప్రశంసల వర్షం కురిపించారు. "సమంతకు నేను అభిమానిని. 5 సంవత్సరాలుగా ఆమెను దగ్గర నుంచి చూస్తున్నాను. ఆమె బాధపడినప్పుడు నాకు కన్నీళ్లు వచ్చేవి. సమంతను చూసి ఎంతోమంది అమ్మాయిలు ధైర్యం తెచ్చుకోవాలి. ఆమెతో సినిమా తీయాలని రెండుసార్లు ప్రయత్నించాను. కానీ, కుదరలేదు. ఎప్పటికైనా సమంతతో కచ్చితంగా సినిమా తీస్తాను. ఆమె నటించిన 'ఊ అంటావా..' పాట నాకు చాలా ఇష్టం" అని చెప్పారు. ఈ మాటలకు సమంత స్పందిస్తూ.. తనకు యాక్షన్ ఫిల్మ్ చేయాలనుందని చెప్పారు. కచ్చితంగా యాక్షన్ ఫిల్మ్ చేద్దామని సుధ అన్నారు.





# ఉగ్రదాడి.. వారికి క్షమాపణలు చెప్పిన నటి

ఈనెల 22న పహల్గాంలో జరిగిన దాడిని ఖండిస్తూ హీనా ఖాన్ పెట్టిన పోస్ట్ ప్రస్తుతం వైరల్ అవుతోంది. తన స్వస్థలం కశ్మీర్‌లో ఉన్న నటి ఈ దాడి తీవ్రంగా కలచివేసిందని పేర్కొన్నారు. దాన్ని ఓ చీకటి రోజుగా అభివర్ణిస్తూ.. భారతదేశంలో ఉండే హిందువులందరికీ క్షమాపణలు చెప్పారు."ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయిన అమాయకులకు సంతాపం తెలుపుతున్నాను. అది ఓ చీకటి రోజు. కనీసం మానవత్వం లేకుండా ఈ దాడికి పాల్పడ్డారు. తమను తాము ముస్లింలుగా చెప్పి.. ఎదుటి వారిపై కరుణ చూపకుండా కాల్పులు జరిపిన విధానం భయంకరమైనది. దీన్ని ఖండిస్తున్నాను. అలాగే ఓ ముస్లింగా సిగ్గు పడుతున్నాను. భారతదేశంలో ఉన్న హిందువులందరికీ, నా తోటి భారతీయలకు క్షమాపణలు చెబుతున్నాను. ఈ దాడిలో మరణించిన వారి కుటుంబసభ్యుల కోసం ప్రార్థిస్తున్నాను" అని అన్నారు. కశ్మీర్ గురించి మాట్లాడుతూ.. "కశ్మీర్‌లో గతంతో పోలిస్తే ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. యువ కశ్మీరీల హృదయాల్లో భారతదేశంపై విశ్వాసం ఉప్పొంగుతోంది. ప్రజలంతా ఐకమత్యంతో ఉంటున్నారు" అని తెలిపారు.ఇది భారత్‌కు ఎంతో క్లిష్ట సమయమని అందరం కలిసి మన దేశానికి మద్దతు ఇవ్వాలని కోరారు. ఇప్పుడు రాజకీయాలు చేయొద్దన్నారు. మతాలు, కులాల కంటే ముందు మనమందరం భారతీయులమని అన్నారు. ప్రస్తుతం హీనాఖాన్ పోస్ట్ వైరల్ అవుతుండగా.. నెటిజన్‌ను ఆమెను ప్రశంసిస్తున్నారు. అందరూ మీలా ఆలోచిస్తే ఎలాంటి అల్లర్లు జరగవని కామెంట్స్ చేస్తున్నారు. కశ్మీర్‌లో మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన పహల్గాం సమీప బైసరన్ లోయలో ఉగ్రవాదులు మంగళవారం భీకర దాడి కి పాల్పడిన సంగతి తెలిసిందే. మధ్యాహ్నం 3 గంటల సమయంలో సైనిక దుస్తుల్లో వచ్చిన ముష్కరులు పర్యాటకులను చుట్టుముట్టి.. అతి సమీపం నుంచి వారిపై కాల్పులు జరిపారు. ఈ ఘటనలో మొత్తం 26 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడికి పాల్పడిన ఉగ్రవాదులు ఎక్కడ నక్కినా సరే వెతికి మరీ శిక్షిస్తామని ప్రధాని మోదీ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.

# 'రాజాసాబ్'.. టీజర్ అలర్ట్



కథానాయకుడు ప్రభాస్.. దర్శకుడు మారుతి కలయికలో రూపొందుతున్న పాన్ ఇండియా చిత్రం 'ది రాజాసాబ్' . పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. నిధి అగర్వాల్, మాళవిక మోహనన్ కథానాయికలు. చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమా నుంచి మే నెలలో టీజర్ రానున్నట్లు ఇప్పటికే వార్తలు వినిపిస్తున్న సంగతి తెలిసిందే. కాగా, ఇప్పుడీ అంశంపై దర్శకుడు మారుతి సామాజిక మాధ్యమాల వేదికగా పరోక్షంగా హింట్ ఇచ్చారు. తాజాగా ఆయన ఓ ఆటో వెనకున్న 'రాజాసాబ్..' పోస్టర్‌ను ఎక్స్‌లో పంచుకుంటూ.. దానికి "హై అలర్ట్.. మే మధ్య నుంచి వేడి గాలులు మరింత పెరగనున్నాయి" అని ఓ ఆసక్తికర వ్యాఖ్యను జోడించారు. దీంతో మే నెల మధ్యలో ఈ చిత్ర టీజర్ విడుదల కానుందని పరోక్షంగా స్పష్టత వచ్చినట్లయింది. ఇప్పటికే ఈ టీజర్‌కు సంబంధించిన గ్రాఫిక్స్ పనులు పూర్తయ్యాయని.. విదేశాల నుంచి ప్రభాస్ తిరిగి రాగానే తనతో డబ్బింగ్ పూర్తి చేసి టీజర్ విడుదల తేదీని అధికారికంగా ప్రకటిస్తారని తెలుస్తోంది. రొమాంటిక్ కామెడీ హారర్ థ్రిల్లర్‌గా ముస్తాబవుతున్న ఈ సినిమాలో ప్రభాస్ రెండు విభిన్న పాత్రల్లో కనువిందు చేయనున్నారని తెలుస్తోంది. ప్రస్తుతం ముగింపు దశలో ఉన్న ఈ సినిమా ఈ ఏడాది చివర్లో థియేటర్లలోకి వచ్చే అవకాశముంది. ఈ చిత్రానికి సంగీతం: తమన్, ఛాయాగ్రహణం: కార్తీక్ పళని.



# ప్రేమ.. వినోదం.. థ్రిల్

ప్రియదర్శి హీరోగా రానా దగ్గుబాటి సమర్పణలో రూపొందుతున్న చిత్రం 'ప్రేమంటే'. నవనీత్ శ్రీరామ్ తెరకెక్కిస్తున్న ఈ సినిమాని జాన్వీ నారంగ్, పుస్కుర్ రామ్‌మోహన్ రావు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఆనంది కథానాయిక. సుమ కనకాల కీలక పాత్ర పోషిస్తోంది. చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమా తాజాగా ఓ కీలక షెడ్యూల్‌ను పూర్తి చేసుకున్నట్లు చిత్రవర్గాలు గురువారం ప్రకటించాయి. ఈ షెడ్యూల్‌లో భాగంగా నాయకానాయికలతో పాటు ప్రధాన తారాగణంపై కీలక సన్నివేశాలు చిత్రీకరించినట్లు తెలిపాయి. ప్రేమ, వినోదం, థ్రిల్లింగ్ అంశాలు మిళితమై ఉన్న కథతో రూపొందుతున్న చిత్రమిది. 'సారంగపాణి జాతకం'తో ప్రేక్షకుల్ని అలరించనున్నారు ప్రియదర్శి. ఆయన.. రూపా కొడువాయుర్ జంటగా మోహనకృష్ణ ఇంద్రగంటి తెరకెక్కించిన ఈ చిత్రం ఈరోజు థియేటర్లలోకి వస్తోంది. ఈ నేపథ్యంలోనే గురువారం ఈ చిత్ర థీమ్ సాంగ్‌ను విడుదల చేశారు. "తెల్లా తెల్లారినాదో ఊరుకోదు కన్ను.." అంటూ సాగిన ఈ పాటకు వివేక్ సాగర్ స్వరాలు సమకూర్చగా.. రామజోగయ్య శాస్త్రి సాహిత్యమందించారు. రామ్ మిర్యాల ఆలపించారు.

# నాని 'హిట్ 3'.. సెన్సార్ రిపోర్టు: 'సీబీఎఫ్‌సీ' సూచించిన మార్పులివే



'హిట్' యూనివర్స్‌లో భాగంగా తెరకెక్కిన మూడో సినిమా 'హిట్: ది థర్డ్ కేస్'. నాని హీరోగా శైలేష్ కొలను తెరకెక్కించిన ఈ చిత్రం మే 1న విడుదల కానున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా సెన్సార్ పూర్తయింది. 'ఎ' సర్టిఫికెట్ జారీ చేసిన సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్‌సీ) కొన్ని మార్పులు చేయాలని మూవీ టీమ్‌కి సూచించింది. ఈ చిత్రం రన్‌టైమ్ సబ్‌టైటిల్స్‌తో సహా 'ఎఫ్' వర్డ్స్‌ను తక్కువగా వినియోగించాలని, ఓ పదాన్ని మ్యూట్ చేయాలని చెప్పింది. "పోలీస్ యూనిఫామ్ కాలిపోతున్న దృశ్యాల్ని మార్చాలి. కాళ్లు, చేతులు, వేళ్లను కట్ చేసే సన్నివేశాల్లో ఫ్లాష్ తగ్గించాలి. రక్తం చిందే సీన్లలో రెడ్ కలర్‌ను డార్క్‌గా చేయాలి".. ఇలా సీబీఎఫ్‌సీ చేసిన పలు సూచనల మేరకు వాటిలో మార్పు, చేర్పులు చేసి, చిత్ర బృందం తుది కాపీని సమర్పించింది.